
సిర్పూర్(టీ): గోవింద్‌పూర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కోనేరు మధులిక


చింతలమానేపల్లి :రవీంద్రనగర్-1 మార్కెట్‌లో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# మరోసారి అవకాశమివ్వండి

- బీఆర్ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు


దహేగాంలో అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

దహేగాం. నంబర్ 24: మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని దహేగాం, హత్తిని, కల్వాడ, లగ్గాం, చౌక, బోర్లకుంట, ఇట్యాలతో పాటు కన్నెపల్లి మండలంలోని సాలిగాం, మాడవెల్లి, భీమిని మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని, కారు గుర్తుకు ఓటేసీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి రామరావు, రైతుబంధు మండల కన్వీనర్ కమ్మగౌని సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పంచ్‌లు ఉప్పాల లక్ష్మి, సుజాత, హడ్కర్ గోపి బాయి, జర్పుల శ్యామల, కోండ్ర అనుష, లక్ష్మి, రత్నం మధుకర్, వశాక మురారి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

**• మరోసారి కోనప్పను గెలిపించాలి..**

సిర్పూర్(టీ), నవంబర్ 24 : సిర్పూర్(టీ) ఎమ్మెల్యేగా మరోసారి కోనేరు కోనప్పను గెలిపించాలని కోనేరు కోనప్ప కోడలు కోనేరు మధులిక కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని గోవింద్‌పూర్ కాలనీ, డౌనల్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, పలు అభివృద్ధి పథకాలను ఓటర్లకు వివరించారు. సిర్పూర్ మరింత అభివృద్ధి కావాలంటే కోనప్పను గెలిపించాలని కోరారు. ఆమె వెంట మండల కోఆప్షన్ సభ్యుడు కీజర్‌హుస్సేన్, ఉపసర్పంచ్ తోట మహేశ్, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**• రవీంద్రనగర్ మార్కెట్‌లో భారీ ర్యాలీ**

చింతలమానేపల్లి, నవంబర్ 24 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా రవీంద్రనగర్-1 మార్కెట్ వారసంతలో కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీ ఆధ్వర్యంలో గంగాపూర్‌రోడ్డు నుంచి ప్రధాన రహదారి గుండా భాజాభజంత్రీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారసంతలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ ర్యాలీలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు పాల్గొన్నారు.


సిర్పూర్(టీ): గోవింద్‌పూర్ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న కోనేరు మధులిక


దహేగాంలో యువతను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప


దహేగాంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప

**• జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

కౌటాల, నవంబర్ 24 : మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నది. మండలంలోని నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ తరుపున ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్పంచ్ వొజ్జల మౌనిష్, ముత్తపేటలో సర్పంచ్ ఆదె శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గ్రామంలోని అన్ని వాడల్లో ఇంటింటిటా తిరిగి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారి వెంట కౌటాల ఉపసర్పంచ్ తిరుపతి, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, నాయకులు డబ్బా బాపు, అశోక్, ప్రకాశ్, గోపాల్, అశోక్, గుజ్జ రమేశ్, ధోని అంజన్న, శంకర్, పున్నయ్య, అశోక్, సాయి తదితరులు ఉన్నారు.


కౌటాల: కౌటాల మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కౌటాల: ముత్తంపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్

# ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

- ఇద్దరికి గాయాలు
- ఆసుపత్రికి తరలింపు

చింతలమానేపల్లి, నవంబర్ 24 : మండలంలోని ఆడెపల్లి అటవీ ప్రాంతంలోని భీమన్న దేవర సమీపంలో శుక్రవారం ఉదయం ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు,బైక్ ఢీ కొన్న ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన ప్రకారం.. ఆసిఫాబాద్ నుంచి డబ్బా మీదుగా అహేరి వెళ్లే ఆర్టీసీ బస్సు (ఏపీ0038)వెళ్తుండగా అదే సమయంలో బెజ్జూర్ మండలం బారెగూడ నుంచి టీచర్లు గోవర్ధన్, అనసూయ బైక్‌పై ఆసిఫాబాద్ మీటింగ్ వెళ్తుండగా అదుపుతప్పి బస్సును ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని స్థానికులు కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ ప్రభాకర్ చింతలమానేపల్లి పోలీస్‌లో ఫిర్యాదు చేశారు.


చింతలమానేపల్లి: ఆడెపల్లి శివారులోని అడవి ప్రాంతంలో ఢీకొన్న బస్సు, బైక్

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

వాంకిడి,నవంబరు 24:ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయా లని బీఆర్ఎస్ నాయకులు,పార్టీశ్రేణులు మండల వ్యాప్తంగా ఓటరును విజ్ఞప్తి చేశారు.గతంలో పాలించిన కాంగ్రెస్ అభివృద్ధి చేసిందే మీ లేదని,బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని జడ్పీటీసీ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ బస్తీ,బండేవాడ,పేర్కవాడ, తెలివాడా

పోస్ట్ ఆఫీసు వాడలలో స్థానిక సర్పంచ్ బండే తుకారం,పార్టీ నాయకుడు అశోక్ ,యువజన అధ్యక్షులు ఎంగలి రాకేష్ కుమార్,రామ గిరి విశాల్,యువజన బృందం శైలేష్,అశుతోష్,పవన్, సాయి,అంకిత్,రఘు,ప్రణయ్,గణేష్‌తో కలిసి కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ప్ర చారం నిర్వహించారు.మరిన్ని సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నా రు.కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులకు శ్రీరామ రక్ష అని,మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఆసి ఫాబాద్ నియోజకవర్గ అభ్యర్థి కోవ లక్ష్మీను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.


వాంకిడి: సరాండి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ కమలాకర్,కార్యకర్తలు